# ప్రజల ముందు బహిరంగ విచారణకు నేను సిద్ధం అన్న కందగట్ల



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి3) 1-3-2024 సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి కందగట్ల సురేందర్ ను బహిష్కరణ వాట్సాప్ ప్రకటన పార్టీ ముగ్గురు ప్రతినిధులతో చేయించాడు. పార్టీలోనే ఉంటూ విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతున్నట్లు మరియు ప్రజా ఫంథా వాళ్ళతో రహస్య మంతనాలు జరిపి మూడు లక్షలు రూపాయలకు అమ్ముడుపోయినట్లు సురేందర్ రాజకీయంగా ఆర్థికంగా దిగజారాడని, పార్టీ పై కొంతమంది శ్రేణులతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నానని ప్రజాపంథా లోకి కొంతమందిని తీసుకెళ్లడానికి ప్రయత్నం చేశానని వారు నా నిజ స్వరూపం

తెలుసుకొని సురేందర్ విధానాలను ఎండగట్టారని మరల చంద్రన్న వర్గంతో చర్చలు జరిపి అందులోకి వెళ్ళడం కోసం ఎప్పుడో జరిగిన విషయాలను చర్చించుతున్నాడని ఈ విషయాలన్నీటి పైన 28-2-2024 సారంగపాణి ఫోన్ ద్వారా వాట్సాప్ లో కొన్ని విషయాలను గుర్తు చేస్తూ మరికొన్ని కల్పితాలతో వాట్సాప్ చేశారు. నిజాలను మసిపూసి మారేడుగాయ చేయడం కోసం లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు చిత్రీకరణ చేసి అబూత కల్పనలతో అబద్దాలను నిజాలుగా సత్య దూర్ అవాస్తవాలను చిత్రీకరణ చేశాడు.

2024 ఫిబ్రవరి 28వ తారీకు తునికాకు సమస్యపై కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డిఎఫ్ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నన్ను బహిష్కరించిన జిల్లా అధికార ప్రతినిధుల్లో ఒకరైన ఉమర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేందర్ మరి కొంతమంది కామ్రేడ్స్ పాల్గొన్నారు.

దీనికంటే ముందు జిల్లా కేంద్రంలో ఢిల్లీ రైతులపై కాల్పులు జరిగిన దానికి నిరసనగా వరుసగా కార్యక్రమంలో పార్టీ ఏఐకేఎంఎస్ జిల్లాస్థాయి ప్రోగ్రాం లో పాల్గొన్నా కార్యక్రమాలను ప్రతిదీ వాట్సాప్ ఫేస్ బుక్ పోస్టుల ద్వారా బహుయ ప్రపంచం చూసే ఉంటారని అభిప్రాయపడుతున్నాను. వరుసగా పార్టీ జిల్లా కమిటీ సమావేశాలు జిల్లా సెంటర్ బాధ్యుడు రాష్ట్ర కార్యదర్శి ఇన్చార్జి సమీక్షంలో సమావేశాలు అనేకం నిర్వహించుకున్నాము. వీటి కంటే ముందు జరిగిన జిల్లా కమిటీ సమావేశాలలో కూడా సురేందర్ కు సంబంధించిన ఎజెండా పెట్టడం కానీ చర్చించడం కానీ ఎక్కడా జరగలేదు.

పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా జిల్లా సెక్రటేరియట్ సభ్యుడిగా ఉన్న నేను ఇటీవల జరిగిన మహాసభల్లో తిరిగి జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది.

పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పార్టీ విచ్ఛిన్నానికి ఆర్థిక అరాచకత్వానికి ముఠాపద్ధతులకు పాల్పడినప్పుడు విప్లవ పార్టీ నిర్మాణంలో వెంటనే జిల్లా కమిటీ ఏర్పాటు చేసి ఆ సభ్యుడు సమీక్షంలో విషయాలను చర్చించి తగు నిర్ణయాలు చేసుకోవడం విప్లవ సాంప్రదాయం నిర్మాణ పద్ధతి.

ఇది పార్టీ నిర్మాణ సాధారణ సూత్రం.

వరుసగా జరిగిన డీసీ సమావేశంలో ఎక్కడా సురేందర్ గురించి చర్చించబడని విషయాలు రెండు మూడు రోజుల క్రితం అర్ధాంతరంగా ఏర్పడినట్లుగా చిత్రీకరణ చేసి నాపై తప్పుడు ప్రచారానికి పూనుకోవడం నిర్మాణ పద్ధతులకు భిన్నమైనది. పార్టీ నుంచి నన్ను వెళ్ళగొట్టడం కోసమే ఈకుటిల యాత్నంలో భాగమే మధు ఈ బహిష్కరణ ప్రకటన చేయించాడని నేను భావిస్తున్నాను. నాతో పార్టీ జిల్లా సెంటర్ బాధ్యుడు ఫోన్లో గత వారం రోజుల నుంచి వాకబ్ చేస్తూ పార్టీలో ఏర్పడిన ఇంటర్నల్ విషయాలను చర్చించుకుందాం అని ఎట్టి పరిస్థితులలో తొందరపడవద్దని మాట్లాడిన విషయాలు నా వద్ద ఉన్నాయి.

ఈ విషయాలు పరస్పరం నాతో చర్చించుకుంటూనే ఇలా కొనసాగుతుండగానే మరోపక్క బహిష్కరణ ప్రకటన చేయడం దేనికి నిదర్శనం అవుతుంది. అంటే మధు దిగజారినతనానికి నిదర్శనం అవుతుంది.

సురేందర్ దిగజారిపోయాడని ముగ్గురు అధికార ప్రతినిధులతో ప్రకటన రాసిన అధినాయకుడా నీ స్థానం నీ ప్రయాణం ఎలా కొనసాగుతుందో ప్రజలు విప్లవ శ్రేణులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తల్లి పొట్టి నీళ్ల మేనమామకు తెలిసినట్లుగా

నీ చరిత్ర నాకు తెలియంది కాదు కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడి కరాబ్ అవుతుంది. పచ్చి పులుసు కంటే పలసనవుతావు రాజకీయంగా నైతికంగా ఆర్థికంగా దిగజారిన నీవు నన్ను దిగజారినవు అనడానికి ఏలాంటి నైతిక హక్కు నీకు లేదని స్పష్టపరుస్తున్నాను.

నమ్ముకున్న రాజకీయాలను నట్టేట్ల ముంచి ఆ విధానాలకి తూట్లు పొడిచి మరల ఆ రాజకీయాలనే కాపాడుతున్నట్లు చెయ్యి తూర్పుకేలి చూపెట్టి కాలు పడమరకేళి నడిపించినట్లు నీ ఆచరణ స్పష్టంగా అర్థం చేసుకొని జిల్లా కమిటీ లో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేసుకుపోయే పద్ధతి , కమిటీ సమావేశాల ఎజెండాలు పరిపూర్తి చేయకుండానే మధ్యలోనే పాడగట్టి సన్నాయి నొక్కులు నొక్కే నీ ముఠా ఆలోచనలు ఎప్పుడో పసిగట్టాను.

నిన్ను నీ విధానాలను ముఠా పద్ధతులను నిలదీసినందుకే నాపై కక్ష గట్టీ వెంటాడి వేటాడి ఒక పథకం ప్రకారం ముఠా పద్ధతిలో నన్ను టార్గెట్ చేస్తూ పార్టీ నుంచి వెళ్ళగొట్టే పథకాన్ని రచించి బహిష్కరణ ప్రకటన చేయించావు.

రాజకీయాలకు వ్యక్తి లోబడి పని చేయాలి కానీ వ్యక్తి నియంతల వ్యవహరిస్తూ ఎవరు భిన్నాభిప్రాయాలు కలిగిన ప్రశ్నించిన వారి వెంట పడటం వారిని వేదించి సాధించడం వారిని పార్టీ నుంచి వెళ్ళగొట్టే దాకా ఏమ్మాడి పడడం ఏం సంస్కృతి. విప్లవం పేరుతో ఎందరినీ మోసం చేస్తావు ఇంకా ఎంతమందిని భలి తీసుకుంటావ్ చరిత్రకే వదిలేద్దాం. మధు అల్లుడు గౌని నాగేశ్వరరావు ఇటీవల కాలంలోనే పార్టీలోకి హెూల్ టైమర్ గా వచ్చాడు.

తను ఉంటున్నది పాల్వంచనైనా కొత్తగూడెం డివిజన్ కమిటీ సబ్ డివిజన్ కమిటీలకు లెటర్ ఇవ్వకుండా అప్పటి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ యాకన్నకు తెలియకుండానే లెటర్ ఇవ్వకుండానే అల్లుడిని మామ డైరెక్ట్ గా పార్టీలోకి తీసుకోవడం పాల్వంచ సబ్ డివిజన్ కార్యదర్శిగా చేయడం భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా కొనసాగుతున్న కా,,మోరె రవిని ఒక పథకం ప్రకారం వెళ్ళ గోట్టి అల్లుడిని భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడిగా జిల్లా సెక్రటేరియట్ సభ్యుడిగా ఆర్సి సభ్యుడిగా ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఫ్యాక్షన్ మెంబర్ గా కాంట్రాక్ట్ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోదావరి లోయ బోగ్గుగని కార్మిక సంఘం ఆర్సి బాధ్యుడిగా రాష్ట్ర నాయకుడిగా ఏకకాలంలో ఇన్ని పదవులను ఏమి కష్టపడకుండానే ఆవునూరి మామ అల్లుడికి ప్రజెంటేషన్ గా నాయకత్వ బాధ్యతలను ఇచ్చాడు.

గౌని నాగేశ్వరరావు అనే వ్యక్తి మధు కూతురిని పి డి ఎస్ యు ఆర్గనైజేషన్ లో ఉన్నప్పుడు ఆదర్శ వివాహం చేసుకొని సంవత్సరాలకు తరబడి పార్టీకి దూరంగా ఉంటూ హైదరాబాదులో కొన్ని సంవత్సరాలు కొత్తగూడెం ఓసి లో కొన్ని సంవత్సరాలు పనులు చేసుకుంటూ జీవించిన వ్యక్తి ఏ కమిటీలో తన పాత్ర లేని వ్యక్తిని ఒకేసారి పార్టీలోకి తీసుకువచ్చి ఏకకాలంలో ఇన్ని పదవులు ఇవ్వడం.

ఆఖరికి జిల్లా కార్యదర్శి బాధ్యతలు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తీసుకెళ్లే ప్రయత్నాలు మధు నిరంతరం అల్లుడు గౌని నాగేశ్వరావు కోసం పార్టీ నాయకులతో చర్చించి బాధ్యతలు ఇచ్చే విషయంలో కన్విన్స్ చేసి ఏదో ఒక రకంగా పై కమిటీలలోకి తీసుకువచ్చే పద్ధతి మధు విప్లవ మేధస్సును ఎలా అర్థం చేసుకోవాలి. ఈ ముఠా పద్ధతులకు తప్పుడు దోరణులను నిలదీసినందుకే నాపై తీవ్రమైన కక్ష పెంచుకొని మామ అల్లుడు పథకం పన్ని తెర వెనక వాళ్ళు ఉండి తెరపైకి కొంతమంది కామ్రేడ్స్ ని తీసుకువచ్చి బహిష్కరణ ప్రకటన చేయటం మామ అల్లుడు వ్యూహ రచనలో భాగమేనని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

పాల్వంచ కలెక్టర్ రేట్ ఆఫీస్ ఎదురుగా పార్టీ ఆఫీసు కోసం స్థానికంగా ఉన్న రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడి 250 గజాల స్థలం తీసుకుంటే ఈ స్థలం గౌని నాగేశ్వరరావు ఇల్లు కట్టుకుంటాడని మదే స్వయంగా ఇల్లందు ఆఫీసులో జరిగిన డీసీ సమావేశం లో చర్చకు పెట్టి నిర్ణయం చేయించాడు. ఆఫీసు స్థలాలను తీసుకోవడం కుటుంబ సభ్యులు ఇల్లు కట్టుకోవడం ఏమిటని ప్రశ్నిస్తే ప్రశ్నించేవారు మధుకు అరాచకులు శత్రువులుగా ట్రీట్ చేయడం పరిపాటుగా మారుతుంది.

పార్టీలో నిర్మాణ పద్ధతి పూర్తిగా ధ్వంసం అయింది. మధు చెప్పిందే వేదాంతం ఆయన చెప్పిందే సిద్ధాంతం పార్టీని తన జేబు సమస్తగా వాడుకుంటున్నాడు. కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడు.

రాజకీయాలు మార్చుకోనప్పుడు కొంతమందిని వెళ్ళగొట్టడం? రాజకీయాలు మార్చుకున్నా పేరుతోటి మరల కొంతమందిని వెళ్ళగొట్టడం రెండుసార్లు పార్టీ చీలికలకు ప్రధాన సూత్రధారి పాత్రధారిగా కర్మ కర్తగా వ్యవహరించాడు.

ఈ చీలికల వలన పార్టీ చాలా బలహీనంగా విప్లవ శ్రేణులు అభిమానులు

సాలేడు గ్రామాలు నిర్మాణపరంగా బలహీనపడ్డాయి ఈ ప్రాంతంలో బలంగా ఉండే ప్రజలు వీరి పరిస్థితి చూశాక బూర్జువా పార్టీలను ఆశ్రయించాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు.

ఒకరకంగా పూలమ్మిన దగ్గరే కట్టెలమ్మే పరిస్థితికి నెట్టబడ్డారు.

అయినా సంక్షించుకొని నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాల్సి ఉంది.

క్రింది నుంచి పై వరకు తను ఒక్కడే పనిచేస్తున్నట్లుగా తన చుట్టూ పార్టీని తిప్పుకోవడం కోసం అన్ని ప్రాంతాలు కింది కమిటీల వరకు తానే వెళ్లి పనిచేయడం స్థానిక నాయకులతో ఆర్గనైజర్లకు వారితో సమన్వయం చేసుకోకుండానే ఒంటెద్దు పోకడ పోవడం నిర్మాణ పరంగా కోలుకోలేని దెబ్బ పార్టీపై నాయకులపై కేడర్ పై పడుతుంది.

ఎవరైనా కామ్రేడ్స్ ఈ విషయాలపై ధైర్యం చేసి అడుగుతే వారి పైన సమాధానం చెప్పకుండానే దాడి చేసి భయకంపితులను చేసే విధంగా మీద బడి దాడి చేసే సంస్కృతి ఇప్పటికీ కమిటీలు తన నుంచి ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. బూర్జువా పార్టీలతో సోపతి ఏజెన్సీ పల్లెలలో గేమ్స్ ల పేరుతో నాయకుల పర్యటన రిబ్బన్ కటింగ్ లు ఎన్నికల్లో బూర్జువా పార్టీల దగ్గర నుంచి 3 బోలో వేరాలు రెండున్నర కోట్ల డబ్బులు తీసుకున్నారని బలమైన ఆరోపణలు మధు పై వస్తున్న క్రమంలో నేను ఉన్న జిల్లా కమిటీలో ప్రస్తావనకు తేవటం జరిగింది. ఏ విషయాలు ఉన్నా విప్లవకారుడుగా నిర్భయంగా తెలిసిన విషయాన్ని సంకోషించకుండా నిజమా అబద్దమా తెలుసుకోవడంలో తప్పేముంటుంది. అడగటమే తప్పని ప్రశ్నించడమే తప్పని ప్రశ్నించిన వారి సంగతి చూసేదాకా పార్టీ నుంచి వెళ్ళగొట్టే దాకా వెంట పడటం విప్లవ సాంప్రదాయం అవుతుందా?

మధుకు ఇష్టమైతే వారిని ఎక్కాడ దాకైనా మోస్తాడు తనకు ఇష్టం లేకపోతే వారిని పార్టీ నుంచి వెళ్ళగొట్టే దాకా వెంటపడతాడు ఇది ఆయన నైజాం ఈ విషయాలు ఉమ్మడి పార్టీ నుంచి ఈరోజు వరకు తెలియని వారు ఎవరూ లేరు. మహాసభలు దగ్గరకు వస్తున్న సమయంలో ఒకేసారి జిల్లా కమిటీ లోకి 9 మందిని కొత్తగా రిక్రూట్మెంట్ చేసుకోవడంలో పరమార్థం ఏమిటి?

కమిటీలో మెజారిటీ సాధించటం కోసం తన ముఠాపద్ధతులకు నిలయంగా మార్చుకోవడం కోసం కాదా?

ఆవునూరి మధు గౌని నాగేశ్వరావు లకు సంబంధించి చాలా విషయాలు ఉన్నాయి. ఆధారాలు ఉన్నాయి. టెక్నికల్ రీత్యా కొన్ని విషయాలను వ్రాయలేక ప్రస్తావించలేకపోతున్నాను. నాపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవి ప్రశ్నించిన నా గొంతును నొక్కేయడం కోసం మామ అల్లుడు పడరాని పాట్లు పడుతూ కుట్రపూరితంగా పథకం ప్రకారం ముఠా పద్ధతిలో నన్ను పార్టీ నుంచి బహిష్కరించటం జరిగిందని తెలియజేస్తున్నాను. రాసిన విషయాలపైన ఎక్కడైనా ఎప్పుడైనా బహిరంగ విచారణకు సిద్ధమని ప్రకటిస్తున్నాను. త్వరలో నేను నమ్ముకున్న ప్రతిఘటన పోరాట అవగాహన కలిగిన రాజకీయ పార్టీ

భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ప్రజల తరఫున ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడుతామని తెలియజేస్తూ.



## కాకా స్మారక సెవెంత్ సౌత్ ఇండియా లెవెల్ కరాటే పోటీలు ప్రారంభం

మందమర్రి మార్చి 3 (వాయిస్ టుడే) మందమర్రి సింగరేణి సిఐఎస్ఎఫ్ బ్యారక్ లో స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి కాకా వెంకటస్వామి స్మారక సెవెంత్ సౌత్ ఇండియా లెవెల్ కరాటే పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి కరాటే పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఏవి కన్స్ట్రక్షన్ సౌజన్యంతో ఉమెన్స్ డే రన్..!

### ముఖ్యఅతిదులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మక్బుల్ జానీ..!

వాయిస్ టుడే న్యూస్, మార్చి 03 మేడిపల్లి : ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే రన్-2024" కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో రాచకొండ రనర్స్ వారి ఆధ్వర్యంలో ఏవి కన్స్ట్రక్షన్ సౌజన్యంతో నందనవనం పార్క్ నందు నిర్వహించిన 5%ఖ, 10ఖ, 21ఖ% రన్ లో ముఖ్య అతిధిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పోలీస్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ పాల్గొన్నారు.అనంతరం అయన మాట్లాడుతూ...5%ఖ, 10ఖ, 21ఖ% లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రన్ ద్వారా ఆరోగ్యంగా ఉండడం మరియు ఫిట్ గా ఉండడం ఎంత అవసరమో తెలియజేస్తున్నారన్నారు. మానసికంగా శారీరకంగా ప్రజలు తమ ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, యోగ మొదలైనవి క్రమం తప్పకుండా రోజు వారి దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు.



## ప్రధాని మోడీ అదిలాబాద్ పర్యటనను విజయవంతం చేయాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారని

భారతీయ జనతా పార్టీ రామకృష్ణాపూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ...అదిలాబాద్ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయడానికి ప్రధాని మోదీ రావడం జరుగుతుందని 6697 కోట్ల రూపాయలతో శంకుస్థాపన ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టబోతున్నారని అదిలాబాద్ నుండి వేలా వరకు జాతీయ రహదారి కొరకు 491 కోట్లు హైదరాబాద్ నుండి భూపాలపల్లి వరకు 63వ నేషనల్ హైవే కొరకు 136 కోట్లు, రామగుండం ఎన్టిపిసి ధర్మల్ పవర్ యూనిట్ 2 వరకు 6000 కోట్లు, ఆదిలాబాద్ నుండి పింపాల కుట్టి రైల్వే లైన్ విద్యుదీకరణ కొరకు 70 కోట్ల రూపాయల అభివృద్ధి శంకుస్థాపనలు ప్రారంభించబోతున్నారు. కాబట్టి పట్టణంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయాలని,రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో 17 ఎంపీ గెలిపించాలని, మరోసారి భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 పైగా ఎంపీ అభ్యర్థులను గెలిపించి భారత ప్రధానిగా మరో అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ సత్యనారాయణ, వైద్య శ్రీనివాస్, కుమ్మరి రామ్ కిషోర్ ఓరుగంటి సాయి, బద్రి సతీష్, ఉరుసు నరసయ్య, బంగారి ప్రసాద్ వీరమల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి-రెండు చుక్కలు..!

### పాల్గొన్న మేయర్ జక్కా స్థానిక కార్పొరేటర్ దొంతిరశంకర్ రెడ్డి..!




వాయిస్ టుడే న్యూస్, మార్చి 03 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతి కాలనీ అంగన్వాడీ సెంటర్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం కమీషనర్ త్రిలేశ్వర్ రావు, మేనేజర్ జ్యోతి,విహరిక కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి,మధు,మోహన్ రెడ్డి, తిరుమలేష్, రామాంజనేయ రెడ్డి,విజయ్, రాకేశ్ రెడ్డి, హనుమంతరావు,, అంగన్వాడీ టీచర్ సుశీల,ఏఎన్ఎం బారతి తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో పల్స్ పోలియో కార్యక్రమము..!



వాయిస్ టుడే న్యూస్, మార్చి 03 బోడుప్పల్ : ఆదివారం రోజు పల్స్ పోలియో కార్యక్రమములో భాగముగా బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో 18 కేంద్రములు మరియు చెంగిచర్ల యందు 4 కేంద్రములు మొత్తముగా 22 కేంద్రములు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమును మేయర్ సామల బుచ్చి రెడ్డి, కమీషనర్ జి. రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ తో కలిసి ప్రారంభించడం జరిగిందని. ఇట్టి కార్యక్రమములో వైద్య అధికారులు, కార్పొరేటర్లు,వైద్య సిబ్బంది, నగర పాలక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం




ఎల్ బి నగర్ మార్చి 3(వాయిస్ టుడే) చైతన్యపురి డివిజన్ లో గల ఆదర్శ ఫౌండేషన్ లో ఉంటున్న అనాధ పిల్లలు స్కూల్ ఫీజు బకాయిలు ఉన్నారని తెలియడంతో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తన మిత్రులు గంగాపురం ప్రసాద్ రెడ్డి, సంతోష్ గుప్తా, నరేందర్, సూర్య ల సహకారంతో నలభై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం హాస్టల్ ఇంచార్జ్ లు జకీయా ఫాతిమా, ప్రదీప్ లకు ఆదివారం అందజేశారు. ఈ సందర్బంగా డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన సంపాదనలో కొంత మేరకు ఇలాంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించాలని కోరారు. అడిగిన వెంటనే సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కృష్ణ, సంతోష్ యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకు వెళ్లిన: మొండితోక



మధిర మార్చి 3 వాయిస్ టుడే న్యూస్: మధిర రైల్వే ప్లైఓవర్ మీద వాహనాల మీద ప్రయాణం ప్రాణ సంకటంగా తయారైందని తక్షణమే సమస్యను పరిష్కరించవలసిందిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై వినతి పత్రం అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్ రావు.

## రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు



బాన్సువాడ (కామారెడ్డి జిల్లా). బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రిలో ఈరోజు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ పోచారం శ్రీనివాస రెడ్డి . స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.... రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి. పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి. అందరికీ అందుబాటులో ఉండే విదంగా పోలియో చుక్కల సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది.